# 9వ రోజున అన్నదాన సత్రంలో పూజలు




**అద్దంకి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
సింగరకొండలోని వాసవీ నిత్య అన్నదాన సత్రంలో దేవీ నవరాత్రుల సందర్భంగా 8వ రోజున మంగళవారం దుర్గాదేవి అలంకారంలో, కాశి అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు జవ్వాజి ఏడుకొండలు దంపతులు, మారం వరప్రసాద్ దంపతులు, కొత్తమాసు రాజేష్ దంపతులు, సత్ర కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి ప్రసాద వినియోగము, అన్న ప్రసాద్ వితరణ జరిగింది.

# 9వ రోజున దత్త పాదుకాక్షేత్రంలో పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 30,ప్రభాతవార్త**
స్థానిక నాగులబండ బజారులోని దత్తపాదుకాక్షేత్రం(దత్తగుడి)లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోభాగంగా మంగళవారం 9వ రోజున పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గాదేవిగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో భక్తులను అనుగ్రహించిన అమ్మవారు



**కొరిశపాడు , సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
శరన్నవరాత్రులలో ఏడవ రోజు అయిన మంగళవారం శుద్ధ అష్టమి న అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చి భక్తులను పునీతులను చేశారు మేదరమెట్ల లోని శ్రీ చక్ర సహిత కనకదుర్గ మల్లేశ్వరి స్వామి దేవస్థానంలో దుర్గాష్టమి సందర్భంగా ఆలయ పూజారి చందలూరి జగదీష్ శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య హోమాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. ఈ పూజ లలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతోదంపతులుగా పాల్గొని తమ జన్మ ధన్యం అయిందని భావించారు అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులైన వడ్లమూడి సురేంద్ర స్వామి భవానీ దీక్షాపరులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ధన్వంతరీ దత్త పాదుకా క్షేత్రంలో చుండూరి ప్రత్యేక పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 30 ప్రభాతవార్త**
దుర్గాష్టమి సందర్భంగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ఎన్నికైన చుండూరి మురళీ సుధాకరరావు మంగళవారం దత్త పాదుకా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగసూరి ప్రసాద్, కమిటీ సభ్యులు ధర్మవరపు శ్రావణ్ కుమార్, తమ్మన శ్రీనివాసరావులు స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు.

# బిఆర్‌కెకి ఎంఆర్‌పిఎస్ నేతలు శుభాకాంక్షలు



**అద్దంకి , సెప్టెంబరు 30 ప్రభాతవార్త**
ఎజిపిగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల రామకోటయ్యను మంగళవారం ఆయన కార్యాలయం లో ఎంఆర్‌పిఎస్ నేతలు పూనూరి రమేష్, సుబ్బారావు, బుల్లియ్య, శ్యామేలు కలిసి దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీచక్రసహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 9వ రోజున ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారు దుర్గాదేవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

- సంతమాగులూరు సమన్వయకర్త ఊట్ల నాగేశ్వరరావు
- సమాన్య కార్యకర్తల సమస్యలు నేరుగా జగనన్న దృష్టికే
- పుట్టవారిపాలెం కూడలిలలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



**సంతమాగులూరు ,సెప్టెంబరు 30 ,ప్రభాతవార్త**
వైసీపీ కార్యకర్తలను అదికారపార్టీ నేతలు ,నేతల అండతో అధికారులు అకారణంగా వేదింపులకు గురిచేయడాన్ని పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి కార్యకర్తల ఇబ్బందులను నేరుగా తెలుసుకుని ఇబ్బందులకు గురిచేసినవారి భరతం భవిష్యత్‌లో పట్టేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా డిజిటల్ లైబ్రరిని సిద్దంచేసి కేవలం క్యూఆర్ కోడ్ స్కాన్ సేసి కార్యకర్త తన ఇబ్బందిని అదినేత దృష్టిలో ఉంచేందుకే డిజిటల్ బుక్ ప్రవేశ పెట్టినట్లు వైసీపీ సంతమాగులూరు మండల సమన్వయ కర్త ఊట్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ నూతన ఇన్‌చార్జిచింతల పూడి ఆశోక్ కుమార్ పిలుపు మేరకు మంగళవారం మండలం పుట్టవారిపాలెం కూడలిలోని అద్దంకి శ్రీనివాసరావు నూతన భవనంలో వైసీపీ కార్యకర్తల నేతల మధ్య డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించేందుకు జగనన్న డిజిటల్ బుక్ ను ప్రవేశపెట్టారన్నారు. ఈ డిజిటల్ బుక్ ద్వారా పంపిన సమాచారం కేంద్ర కార్యాలయంలో నిక్షిప్తమై ఉంటుందన్నారు. సమస్యలు నిక్షిప్తమై ఉండటమే కాకుండా వాటి ప్రాధాన్యతను కూడా గుర్తించి ప్రత్యేక విభాగంలో నిల్వ చేయ బడతాయన్నారు.అదికార పార్టీ నేతలు, లేదా అధికారులు ఇబ్బందులకు గురి చేసినప్పుడు సంభందిత ఆధారాలతో డిజిటల్ బుక్ లో నమోదు చేయాలన్నారు. అయితే ఈ డిజిట్ బుక్ ను పార్టీ ప్రతిష్టాత్మకం రూపొందించిందని ఇందులో ఏ ఒక్కరూ నిరాధారమైన లేదా వాస్తవం కాని పిర్యాదులు నమోదు చేయ వద్దని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ ప్రతి నిదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
నేడు పర్చూరు మండలంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొననున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారధి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలతో కలిసి శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పర్యటించనున్నారు. ఉదయం 10.30గంటలకు నూతలపాడు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.40గంటలకు నూతలపాడు గ్రామంలోని పోలేరమ్మ టెంపుల్ వద్ద రూ.95లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. అనంతరం రూ.80లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10.50గంటలకు దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందజేస్తారు. వినికిడి మిషన్లు, చేతి కర్రలు, నడుం బెల్టులు, అందించనున్నారు. ఉదయం 11గంటలకు నూతలపాడు మహిళా సంఘాలకు రూ.2.50కోట్ల డ్వాక్రా రుణాలు అందజేస్తారు. ఉదయం 11.30 గంటలకు సభలో ప్రసంగిస్తారు. ఉదయం 11.45 గంటలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారధిలతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన టీటీడీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఇంకొల్లులో పంచాయతీ పరిధిలో రూ.1.10 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను సొసైటీ కార్యాలయం వద్ద ప్రారంభిస్తారు. సాయంత్రం 3.30గంటలకు జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3.40 రూ.1.68 లక్షల సీసీ రోడ్డు, డ్రైన్లను శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4గంటలకు మారుతి ఐటీఐ కాలేజీలో డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

# ఘనంగా దుర్గాష్టమి వేడుకలు




**బల్లికురవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం దుర్గాష్టమి పర్వదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బల్లికురవ, కొండాయపాలెం, నక్కబొక్కలపాడు, వి.కొప్పెరపాడు, గొర్రెపాడుగ్రామాలలో బ్రాహ్మీ ముహూర్త సమయం లోనే పంచామృతాభిషేకాల అనంతరం, అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పేద పండిత సుధీర్ శర్మ మాట్లాడుతూ దుర్గ, లక్ష్మీ, సరస్వతి, గాయత్రి రాధా, రూపాలు పంచ ప్రకృతి శక్తులు అన్నారు. ఈ ఐదింటికి మూలకారక శక్తి దుర్గాదేవి అన్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండంలో చైతన్యాన్ని దుర్గాంశంగా సంభావిస్తారు. లోకంలో జీవత్వాన్ని, జాగృతిని, నిలవురించి జడత్వాన్ని పెంపొందించాలని అసుర గణం ప్రయత్నించినప్పుడు, కాలాత్మికగా, శతాక్షిగా శ్రీ మాత ఆవిర్భవించిందన్నారు. జ్ఞాన దీప్తిక సంకేతమైన వేదాలను దుర్గాసురుడు అపహరించాడు. దుర్గముడిని సంహరించి, వేదాలను పునరుద్దరింపచేయడానికి త్రిమూర్తుల దివ్య యశస్సుతో విజయ విలాసినిగా దుర్గాదేవి సహకారమైందని వివరించారు. జీవులకు శక్తిని అందిస్తూ, వాటిని పోషిస్తూ, జీవద్దరణ చేసే మహాదేవి, దుర్గాష్టమి నాడు జగదంబగా అవతరించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది.

## అమ్మ ఆశ్రమంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం



**మార్టూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మార్టూరులోని అమ్మ ఆశ్రమంలో స్వస్థ్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వారు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. 45 మంది వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జి.అంజమ్మ, కాంపౌండర్ తనూజ, ఎస్‌కే ఖాజాబి పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి - సీపీఎం



**వెలిగండ్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు ఉషా వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం రామలింగాపురం శాఖా సమావేశం జుటిక సురేష్ అధ్యక్షతన జరిగిన సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల కోసం వేసిన ఇళ్ల స్థలాల లేఅవుట్లు ఊరికి దూరంగా ఉండటం నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం కారణంగా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయారు. కనుక ఈ ప్రభుత్వం అయిన అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల సీపీఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో మంచినీళ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్డు సౌకర్యం కల్పించాలని రామలింగాపురం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లేవని, ఇమ్మడిచెరువు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ, గణేష్‌ని కండ్రిక ఎస్సీ కాలనీకి రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మల్లెల దేవమ్మ, కొండపోగు భాగ్యము, తదితరులు పాల్గొన్నారు.

## ఏజీపీ బత్తుల రామకోటయ్యకు ఎమ్మార్పీయస్ నేతల అభినందనలు



**సంతమాగులూరు, సెప్టెంబరు 30 ,ప్రభాతవార్త**
అద్దంకి సీనియర్, జూనియర్ సివిల్ న్యాయ స్థానాలలో ఏజీపీగా నియమింపబడి భాద్యతలు స్వీకరించిన బత్తుల రామకోటయ్యను మంగళవారం ఎమ్మార్పీయస్ నాయకులు పలువురు అభినందించారు. రామకోటయ్యను అభినందించిన వారిలో ఎమ్మార్పీఎస్నియోజవర్గం అధ్యక్షుడు పూనూర్ రమేష్, నియోజవర్గం గౌరవ సలహాదారుడు పూనూరు నెహెమ్యా, అద్దంకి మండల అధ్యక్షుడు పాలుపోగుసుబ్బారావు, అద్దంకి టౌన్ అధ్యక్షులు దాసరి బుల్లయ్య, మరియు న్యూస్ రిపోర్టర్ ఎడ్లపల్లి సామేలు, అద్దంకిలోని బి ఆర్కే భవన్‌లో రామకోటయ్యను కలిసి ఆయనకు పూలమాల బొకేతో మరియు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రామకోటయ్యకు ఏజీపీగా నియామకానికి సహకరించిన అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు వారు వ్యక్తిగతంగా మరియు స్నేహపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారుమరియు అనుభవజ్ఞులు బి. ఆర్కే కి ఏజీపీ పదవి ఇవ్వడం ఆ పదవికే వన్నెతెచ్చినట్లు అయిందని ఇలాంటి వారిని ప్రోత్స హించటం మంచి పరిణామం అని బి.రామకోటయ్య భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి



**మార్కాపురం, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం మండల సిఐటియు 4వ మహాసభలు మండలంలోని రాయవరం రైల్వే స్టేషన్ లో రంగమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగాయి. సందర్భంగా జీవి.కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వల్ల కార్మిక వర్గము తీవ్రంగా నష్టపోతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకులు, స్కీం వర్కర్లు అందరు ఐక్యంగా ఉండి కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారని, అలాగే స్కీమ్ వర్కర్లకు భద్రత లేకుండా చేస్తున్నారని, బడా కంపెనీలకు దాసోహం చేస్తున్నారా తప్ప రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి రక్షణ లేకుండా భద్రత లేకుండా చేస్తున్నారని వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేసేందుకు విశాఖపట్నంలో జరుగుతున్నటువంటి ఆల్ ఇండియా మహాసభలు స్ఫూర్తిగా ఉండాలని, ఆస్ఫూర్తితో ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ముందుగా సిఐటియు జెండాను మండల కార్యదర్శి కే వెంకటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించాడు. ఈ మహాసభల్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి రూబెన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గుమ్మా బాల నాగయ్య, మండల కార్యదర్శి తురక ఏడుకొండలు, కెవిపిఎస్ నాయకులు జె. నాగయ్య, మహిళా సంఘం నాయకురాలు డి సారా, నాయకులు ఎం మరియమ్మ, టి సరస్వతి, జి కొండమ్మ, జి శాంతి,వి.ఇర్మియ సిహెచ్‌బాబ్,డివైఎఫ్ఐ నాయకులు గుంటూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన త్రయాహ్నిక ఉపన్యాస యజ్ఞం

- ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులకి ఘన సత్కారం



**ఒంగోలుకల్చరల్ ,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
అవిద్యను అంతమొందించటానికి శ్రీలలితాపరాభట్టారిక దశమహావిద్యలుగా అవతరించిందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగడ నరసింహారావు స్మృత్యర్థం జరుగుతున్న త్రయాహ్నిక ఉపన్యాస యజ్ఞంలో మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్యామలా వైభవంపై ప్రసంగించారు. లలితాదేవికి మంత్రిణిగా, జ్ఞానస్వరూపిణిగా శ్యామలాదేవి ఆవిర్భవించిందన్నారు. పరమపామరుడైన వ్యక్తిని మహాకవి కాళిదాసుగా అనుగ్రహించి ఆచంద్రతారార్కం చిరకీర్తిని ఇచ్చిన జ్ఞా..నస్వరూపిణి శ్యామలాదేవి అని తెలిపారు. ముందుగా దేవస్థానం ఈఓ రావెళ్ల శివంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా తన తండ్రిపేరు మీద ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నామని నాటి నుంచి నేటి వరకు ఉపన్యాసకులుగా పొన్నూరు వేంకట శ్రీనివాసులు వారి ఆధ్యాత్మిక సేవలందిస్తున్నారని నిర్వాహకులు మంత్రిప్రగడ ప్రసాద్ అన్నారు. సంస్థ తరఫున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నమయ్య సంగీత సేవాసమితి అధ్యక్షులు ఐ.మురళీకృష్ణ, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య, పట్టణ కళాకారుల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు ఏల్చూరి అనంతలక్ష్మి, ఆధ్యాత్మిక కళాసేవా సంస్థ జాతీయ కార్యదర్శి బుచ్చేశ్వరరావు, గాయకులు ముప్పా నాగేశ్వర రావు, గోవిందు, సిరిగిరి శ్రీనివాసరావు బి.ఎస్.ఎన్.ఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అర్చకస్వాములు నాగార్జునాచార్యులు,రాంబాబుఆచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించి వేదాశీర్వచనం అందజేశారు.



## శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**రాచర్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన రాచర్లలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో అమ్మవారు మంగళవారం శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కట్ట సతీష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కంభం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు మంగళవారం శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ కోటా సత్యమాంబ దేవాలయంలో అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయా దేవాలయాల పూజారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ప్రత్యేక పూజల నిమిత్తం దేవాలయాలకు హాజరైన భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# దుర్గా దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**సంతమాగులూరు సెప్టెంబరు 30 ప్రభాతవార్త**
దసరా నవరాత్రులలో భాగంగా ఏడవరోజు రోజైన మంగళవారం గ్రామాలలో నవరాత్రుల వేడుకలకై ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిళ్ళలలో అమ్మవారిని మహా దుర్గాదేవిగా అలంకరిచి భక్తులకు కనువిందుగా అమ్మవారి దర్శనం లభించింది. మండల కేంద్రమైన సంతమాగులూరు శివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో అమ్మవారిని దుర్గా దేవి గా చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. సంతమాగులూరు ఆర్యవైశ్యసంఘంతో పాటు గ్రామస్తులందరూ ఐఖ్యంగా ఈవేడుక నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటి తెలిపింది.ఎమార్ పిలుపు మేరకు మంగళవారం సంతమాగులూరు

# పోలీసులకు ప్రజలు సహకరించాలి



**పొన్నలూరు,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ కోరారు. మండల కేంద్రమైన పొన్నలూరులో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా పోలీసులు, ప్రజల మధ్య ఉన్న దూరం తగ్గి పరస్పర విశ్వాసం పెరుగుతోందన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంతో పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతున్నారన్నారని, గ్రామస్థుల సమస్యలు తెలుసుకుంటూ, భద్రతా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.పోలీసు అధికారులు రాత్రిపూట గ్రామాల్లో బస చేస్తూ గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రస్తుతం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల గురించి గ్రామస్థులకు వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనుక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనంద ఆశ్రమం నందు విజయదశమి ఉత్సవాలు

**దొనకొండ,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
దొనకొండలో ఉన్న ఆనంద ఆశ్రమం నందు విజయదశమి ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 1 బుధవారం ఉదయం 9 గంటలకు గాయత్రి యజ్ఞం జరుగుతున్నది.ఈ విజయదశమి నవరాత్రులలో గాయత్రీ యజ్ఞంలో పాల్గొనడం చాలా చాలా అదృష్టం మోక్షదాయకం పుణ్యప్రదం గాయత్రీ యజ్ఞంలో పాల్గొనడం వల్ల ముక్కోటి దేవతల అనుగ్రహం లభిస్తుంది సకల కార్యములు సిద్ధిస్తాయి.కావున పిల్లలు పెద్దలు మాతృమూర్తులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి యొక్క అనుగ్రహం పొందవలసిందిగా మనవి.యజ్ఞానికి వచ్చేటప్పుడు కేవలం ఎండు కొబ్బరి గిన్నె మాత్రమే తెచ్చుకోవాల్సిందిగా ప్రార్థన మిగతావి అన్నీ కూడా ఆశ్రమంలోనే ఉంటాయి.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ




**దొనకొండ,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
దొనకొండ మండలం, గంగదేవిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో...1. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ 2. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొంటారు.కావున నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులకు, మహిళలకు, క్లస్టర్లకు, యూనిట్ బూత్ ఇంచార్జిలకు, కూటమి శ్రేణులకు తెలియజేయటం అయినది.

## గుర్రం చలపతికి హోం మంత్రి అనిత క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం ,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి అనిత యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ అభిమాని గుర్రం చలపతి పేరును ఎత్తి అసెంబ్లీ సాక్షిగా కులాలను ఎత్తుతు మతాలాను రేపుతు ఒక సామాజీ వర్గాన్ని కించ పరుస్తూ అసత్యపు ప్రచారాన్ని అమెచెసిందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.గుర్రం చలపతి అనేవ్యక్తిని రెడ్డిసామాజిక వర్గంగా చిత్రికరిస్తూ సాక్షత్తు అసెంబ్లీలోనే అబిద్దను భూచిగా చూపిస్తూ కులప్రస్తావన తెచ్చి మాట్లాడటం తగదని హితవు పలికారు,రానురాను తెలుగుదేశంపార్టీలో కమ్మ కులంలో కూడా పెరుగుతున్నటువంటి వ్యతిరేకతను తట్టుకోలేక ఆక్రోషంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి హోంమంత్రి అనిత అసెంబ్లీలో ఆబిద్దపై చేసినటు వంటి అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కోరారు.నిజానిజాలను తెలుసుకోకుండగా హోంమంత్రి అనిత ఆబిద్దపై చేసిన ఆరోపణలకు ప్రయశ్చితంగా ఆబిద్దను క్షమాపణ కోరాలని ఎమ్మెల్యే డిమాండ్ చేసారు.యర్రగొండపాలెం నియోజక వర్గంలోని త్రిపురాంతకం మండలం మేడపి గ్రామానికి చెందినటువంటి గుర్రం చలపతి కమ్మ సామాజిక వర్గానికి చెందిన కులస్తుడు అని అతను మొదటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరియు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వీరాభిమాని అని అలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి తప్పులను, కూటమినేతలు చేస్తున్నటు వంటి దాడులపై, దోపిడీలపై సామాజిక మాధ్యమాలలో పోస్టుపెట్టాడని ముందు వెనుక చూసుకోకుండా ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్నా అనిత బాధ్యతను మరిచి అమెచేసినటువంటి దిగజారుడు వ్యాఖ్యలు కూటమిప్రభుత్వ పనితీరుని అవివేకాన్ని ఎత్తి చూపుతున్నాయని పత్రిక ప్రకటన ద్వారా హోంమంత్రి వ్యాఖ్యలను ఎమ్మెల్మే తాటిపత్తి చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు.

## భక్తిశ్రద్దలతో దసరా పండుగను నిర్వహించుకోవాలి

- శాంతి సంఘ సమావేశంలో డిఎస్పి యు.నాగరాజు



**కంభం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మార్కాపురం డిఎస్పి యు నాగరాజు తెలిపారు. కంభం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో మంగళవారం శాంతి సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దసరా వేడుకలతోపాటు అక్టోబర్ 3వతేదీ రాత్రి జరిగే అమ్మవారి ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఏటా కంభంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ ఏడాది కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున్, ఎస్ఐ నరసింహారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

7_7.qxd 10/1/2025 12:15 AM Page 1



## ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులతో నైపుణ్యాభివృద్ధి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని మహమ్మదాపురం పీఎంశ్రీ పాఠశాలలో ఒకేషనల్ విద్యార్థులు ఐటీ, టీఈఎస్, బీఎఫ్ఎస్ఐ ట్రేడ్లలో భాగంగా పది రోజుల పాటు ఇంటర్న్షిప్ ప్రోగ్రాంలో వివిధ వృత్తి విద్యా సంస్థలలో పాల్గొన్నారు. ఆన్‌లైన్ సేవ సర్వీస్, బ్యాంకింగ్ సేవ సర్వీసు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వృత్తి విద్యా నైపుణ్యంపై అవగాహన కల్పించినందున విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ అయినా కిషోర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఒకేషనల్ ట్రైనర్స్ బి.వెంకట కృష్ణారెడ్డి, ఎం.భారతి, పీఎంశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రాధాకృష్ణలకు విద్యార్థులు ఒకేషనల్ ట్రైనర్స్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణ కోసమే స్పెషల్ డ్రైవ్

### - ఎస్సై కే.మాధవరావు



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదాలు నివారణ కోసమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కే.మాధవరావు తెలిపారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐ షేక్ ఖాజావలి సూచనలతో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా మంగళవారం వేములపాడు రోడ్డు వద్ద వాహన తనిఖీలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చలానాలు విధించడం జరిగిందని ఎస్సై మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కొనకనమిట్ల మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ బుక్‌ను కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యకర్తలు పడే కష్టాలను, బాధలను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరచవచ్చునని, ప్రజల కోసం పోరాడుతూ కూటమి ప్రభుత్వం నుంచి వేధింపులకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు ఎవరికి ఏ కష్టం వచ్చినా డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చునని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి, మండల వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కామసాని వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా ఆర్‌టీఐ విభాగం కార్యదర్శి మందలపు శ్రీనివాసులురెడ్డి(సీసీకేఆర్), బీసీ సెల్ అధ్యక్షుడు పాలూరి వెంకటేశ్వర్లు, వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, మునగపాడు సర్పంచ్ సిద్ధాభి నబీ, మండల నాయకులు రెడ్డి వెంకటరెడ్డి, తూగుంట్ల నాగార్జునరెడ్డి, మరవతు వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగం అధ్యక్షులు తంగిరాల బ్రహ్మారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ చక్కర వెలుగొండయ్య, బైరెడ్డి కొండారెడ్డి, గాయం జయరామిరెడ్డి, బోయన వెంకటేశ్వర్లు, పకీర్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు - 9 మంది అరెస్టు



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
పొదిలి మండలంలోని ఈగలపాడు గ్రామ వ్యవసాయ పొలాల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై వేమన ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.62,500 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎస్సీసెల్ ఆధ్వర్యంలో నిరసన




**కొనకనమిట్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవటాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నాయకులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యేబూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్‌బాబు, గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంచికల కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలిముట్టి దేవప్రసాద్, ఉపాధ్యక్షులు పొదిలి మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మార్కాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిమూలపు లూక, కొనకనమిట్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ మంచికల చిన్న కోటేశ్వరరావు, పొదిలి పట్టణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, జనరల్ సెక్రటరీ జమ్మలమడుగు ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్నా




**సంతనూతలపాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిఆదేశాల మేరకు మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున సూచనలు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నాడు ఒంగోలులోని ట్రంకు రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు మాదిగ, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ దుడ్డు వినోద్ కుమార్, జిల్లా వైసీపీ సెల్ అధ్యక్షులు గాలి ముట్టు దేవప్రసాద్, సంతనూతలపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తెళ్ళ పుల్లారావు, సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, మండల వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులు గంగవరపు ఋషి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు తెళ్ళ అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేషయ్య, వైసీపీ నాయకులు మహేష్, ఇసాకు, అంజిబాబు, అట్లూరి సుధాకరరావు, రాయపాటి విల్సన్, కే.ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
ఒంగోలులో జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధి పనులకు నిధులు విడుదల

**దొనకొండ,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త**
రాష్ట్రప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి పనులకు, 15 వ ఆర్థికసంఘం నిధులు విడుదల. దొనకొండ మండలమునకు, దొనకొండ మేజర్ పంచాయతీ రు. 1546333/చందవరం రు. 944216/కొచ్చెర్లకోట రు 1176725/గంగాదేవిపల్లె రు. 890596/మల్లంపేట రు.630180/రుద్రసముద్రం రు. 699461/ పోలేపల్లి రు. 759957/వద్దిపాడు రు. 534136/పడమటి వెంకటాపురం రు. 414968/తెల్లపాడు రు. 452989/పెద్దన్నపాలెం రు.722602/రామాపురం రు. 332418/మంగినపూడి రు. 559138/ ఇండ్లచెరువు రు. 788057/అరవల్లిపాడు రు.477435/సంగాపురం రు. 250808/పడమర లక్ష్మీపురం రు. 347192/భూమనపల్లి రు. 366428/లకు రెండవ దఫా కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు మొత్తం రు. 11893639/ మంజూరు చేయడంతో సర్పంచులు హర్షం.

## పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**మార్కాపురం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
లిక్కర్ స్కామ్ లో బెయిల్ పై విడుదలైన పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు మంగళవారం కలిశారు. హైదరాబాదులోఅన్నా రాంబాబు మిథున్ రెడ్డిని కొద్దిసేపు పార్టీ అంశాలను చర్చించుకున్నారు. కూటమి ప్రభుత్వం మోపిన అక్రమ కేసులో పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి జైల్లో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్ఆర్సీపీ నాయకులను లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులు గురిచేస్తుందని ఇరువురు చర్చించుకున్నారు. ఎంపీ మిథున్ రెడ్డి కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, శివాపురం సర్పంచ్ నాగ గురుబ్రహ్మం తదితరులు ఉన్నారు.

## గొట్టం భార్గవి వివాహంలో రాజకీయ ప్రతినిధుల ఆత్మీయ ఉత్సవం



**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కనిగిరి మండలం ఏరువారిపల్లి పంచాయతీ అజీస్ పురం గ్రామ వాస్తవ్యులు గొట్టం అంజయ్య-కాశిలక్ష్మి దంపతుల కుమార్తె భార్గవి వివాహం ఘనంగా జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరంరెడిన బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్ దమ్ము వెంకటయ్య, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, స్టేట్ వాలంటరీ జాయింట్ సెక్రటరీ పూర్ణ, భాస్కర్‌రెడ్డి, ఏరువారిపల్లి పంచాయతీ వైసీపీ అధ్యక్షుడు ఏరువ రవీంద్‌రెడ్డి, కనిగిరి మండల వాలంటరీ ఉపాధ్యక్షుడు పగడాల జగన్, మిట్ట రమేష్‌రెడ్డి, గొట్టం శ్రీరాములు, గొట్టం అంజికుమార్, మారం వెంకటేష్‌రెడ్డి, అంజయ్య, ఆంద్రియ, గురవయ్య, వీరంరెడ్డి కొండారెడ్డి, ఎస్‌కే పెద్దకాశీం, డాక్టర్ నాగబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు అందరూ నడుం బిగించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు




**సంతనూతలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు మనమంతా ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పేర్కొన్నారు. సంతనూతలపాడులోనిసుందరయ్య భవన్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంతనూతలపాడు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంఘ నాయకులు అన్నవరపు శేషారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంలో తీవ్ర ప్రభావం కలిగిస్తుందని దాని ప్రభావం ప్రధానంగా వ్యవసాయ రంగం మీద పడుతుందని అన్నారు. ఆక్వా టెక్స్టైల్ పట్టు వంటి రంగాల మీద తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఉపాధి కోల్పోవడం నిరుద్యోగ సమస్య పెరగడం విద్యార్థి యువజనుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉంటుందని ఆయన అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం ఏకధృవ ప్రపంచం నుండి బహుళ దృశ ప్రపంచడం వైపు సాగేలా చర్చలు సాగాయని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాల్లో భాగంగా ప్రభుత్వ భూముల్ని పరిశ్రమలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఓట్ల సవరణ పేరుతో ఈ దేశ పౌరుడా కాదా అనే దాన్ని ముందుకు తెస్తున్నారని ఇది రాబోయే కాలంలో ప్రమాదంగా మారబోతుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు బలవంతపు భూసేకరణ అనేది పేదల దగ్గర భూములు లాక్కొని వాళ్లను వ్యవసాయ కూలీలుగా మారుస్తున్నారని అన్నారు. పేదల ఇంటికల నెరవేరలేదని జగనన్న కాలనీలు అసంపూర్తిగా మిగిలాయని ప్రభుత్వం పక్కా గృహానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు సంఘం నాయకులు సుదర్శన్ నరసింహం,అడ్డగబొట్టునరసయ్య,ప్రేమల సింగయ్య,దారాసుబ్బారావు,కూకట్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగుతున్న దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు




**సంతనూతలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి మంగళవారం దేవీనవరాత్రి మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం నాటికి ఏడో రోజుకు ఈ వేడుకలు చేరుకొన్నాయి. ఎండోమెంట్ దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయఅర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో స్వామివాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. 7వ రోజున మంగళవారం నాడు దుర్గాదేవి అవతారంలో పార్వతి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆనాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీ లక్ష్మి,మద్దిరాల అంజమ్మ, నీలం చిన్న,సన్నమూరి వెంకటసుశీల, పాలేటిపద్మ,గుంటూరు రంగనాయకులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగ్‌లతో తీర్చిదిద్దారు. మంగళవారం నాడు ఉభయ దాతలుగా సంతనూతలపాడుకు చెందిన గ్రంధె సంజీవరావు వారి కుమారుడు ఉదయ్ కిరణ్, శ్రీనివాసు,అదే విధంగా సంతనూతలపాడుకు చెందిన పెరుగు సుబ్బారావు,పెరుగు వాసులు, వెన్నపూస వేణుగోపాల్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన అడుసుమల్లి సుబ్బారావులు వ్యవహరించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. అనంతరం ఉభయ దాతల ఆధ్వర్యంలో ప్రసాదాలను పంపిణీ చేశారు. శివపార్వతిలను ప్రత్యేక అలంకరణలతో ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ తీర్చిదిద్దారు. సంతనూతలపాడులోని అంకాలమ్మ తల్లి దేవస్థానం విద్యుత్ కార్యాలయం సమీపంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆవులు వారి బజార్ నందు శ్రీ కృష్ణ కమిటీ ఆధ్వర్యంలో వడ్డెరపాలెం, కమ్యూనిటీ హాల్ వద్ద వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఈ దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అదేవిధంగా పేర్నమిట్ట పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## మహిషాసురమర్ధినీదేవి అలంకరణలో అమ్మవారు



**యర్రగొండపాలెంరూరల్,సెప్టెంబర్30,ప్రభాతవార్త**
దసరా నవరాత్రులలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్ధినీదేవి అలంకరణతో మంగళవారం అమ్మవారు భక్తులను కనువిందు చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగింది.ఈ పూజలలో భక్తులు దంపత సమేతంగా ఉదయం సాయంత్రం పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు.అధ్యక్షులు కొత్తమాసు ఆనంత వెంకట సుబ్రమణ్యం,ప్రధాన కార్యదర్శి చీదేళ్ళ సుభ్రమణ్యం,కోశాధికారి చలువాది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్లగట్టులో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

### - దుర్గాదేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు




**కొనకనమిట్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాలలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉభయ దాతలు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయా ఆలయాలలో తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. రాత్రి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పాపిరెడ్డిపాలెంలో చంద్రన్న పచ్చదనం కార్యక్రమం



**దర్శి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ ఆదేశాలతో గురువు అచ్చెన్నాయుడు ఆశీస్సులతో దర్శి మండలం పాపిరెడ్డిపాలెంలో మూర్తుల యలమంద రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ మాట్లాడారు. చెట్లు పెంచడం వల్ల కాయలు, పండ్లు, నీడ అన్ని దొరుకుతాయని చెప్పారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, దానికి కారణం అటవీశాతం తగ్గడమే అని అన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలి - ఏఎస్సై రాంబాబు




**దర్శి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దర్శి మండలం తానంచింతల గ్రామ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ సభ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దర్శి ఏఎస్సై రాంబాబు మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, నిర్మూలనకై జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సు మేరకు ప్రతి నెల 30వ తేదీన దర్శి మండలంలో జరుగుతున్నటువంటి అంటరానితనం, దళితులకు రెండు గ్లాసుల పద్ధతి, నిర్మూలనకై తమ వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాచపూడి మోషే, జూనియర్ అసిస్టెంట్ గోపాలుని సాయి కిరణ్, ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయం సిబ్బంది రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నజీర్ అహ్మద్, దళితులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ



**ముండ్లమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు ముండ్లమూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముండ్లమూరు మండలంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసి బుక్‌ని ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు డిజిటల్ బుక్ లాంచ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మేడికొండ జయంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సూది దేవర అంజయ్య, నియోజకవర్గం ఐతు అధ్యక్షులు బంక నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ అధ్యక్షులు బిజ్జం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చా రవీంద్రారెడ్డి, ఉల్లగల్లు మాజీ సర్పంచ్ గొంది అప్పిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు బిక్షాల రెడ్డి, యూత్ అధ్యక్షులు దుగ్గినేని రామకృష్ణ, సచివాలయాల సంస్కృతి విభాగం అధ్యక్షులు అన్నపురెడ్డి బిక్షాలు రెడ్డి, నాయకుడు పుచ్చా రవీంద్రారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

8_8.qxd 10/1/2025 12:17 AM Page 1



# నేడు ఎన్టీఆర్ భరోస పింఛన్లు పంపిణీ

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
నేడు అక్టోబర్ ఒకటో తేదీన మండలంలోని 10,198 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 36 లక్షల 54వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ నగదు ఉదయం 6.30నుండి పంపిణీ మొదలవుతుంది. ఇందుకోసం 196 మంది సచివాలయం, ఇతర పంచాయతీ సిబ్బందిని పంపిణీ దారులుగా నియమించడం జరిగింది. లబ్ధిదారులు అందుబాటులో ఉండి తొలి రోజే 98శాతం పింఛన్‌లు పంపిణీ చేయబడేందుకు కృషి చేయాలి. ప్రజాసేవలో భాగంగా ప్రజాప్రతినిధులను కూడా పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్టోబర్ 2న ప్రత్యేక గ్రామసభలు

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహించబడే ప్రత్యేక గ్రామసభలను పురస్కరించుకుని 2, అక్టోబర్ 2025 గాంధీ జయంతి నాడు ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక గ్రామసభను నిర్వహించవలెను. ఈ గ్రామ సభలో ప్రభుత్వం తెలియపరిచిన తొమ్మిది ఎజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయవలెను. పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభ ఏర్పాటు గురించి ముందస్తు ప్రచారం గావించి, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకొనవలెను. గ్రామసభ నిర్వహణ అనంతరం మినిట్స్ వివరాలు, ఫొటోలు సంబంధిత ఆన్‌లైన్ యాప్ నందు నమోదు చేయవలెను. గ్రామ పంచాయతీ జమలు-ఖర్చులు, ఆడిట్, గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ గ్రామ పంచాయతీ, పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్, ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు ఆమోదం, జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ తదితర అంశాలపై కులంకుషంగా చర్చించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ని కలిసిన మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కోటి

**టంగుటూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని టంగుటూరు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కోటి మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# దేవస్థాన నిర్మాణానికి శంకుస్థాపన

**టంగుటూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం జయవరంలో కొత్తగా నిర్మించబోతున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానం స్థలంలో దసరా నవరాత్రులు సందర్భంగా పూజలు నిర్వహించి శంకుస్థాపన చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెగ్గం శ్రీనివాసరావు, మల్లవరపు కృష్ణారెడ్డి, చిల్లర సురేష్, బెల్లం కోటేశ్వరరావు, గొల్ల వెంకట శేషయ్య, మండవ లక్ష్మమ్మ, నల్లబోలు పద్మ, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జీఎస్టీ 2.0పై ఇంటింటి ప్రచారం



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని చదలవాడ గ్రామంలో జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం ఎంపీడీవో తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంపీడీవో తేళ్ళ రవికుమార్, అసిస్టెంట్ కమీషనర్ టి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, ఏపీవో డి.రవిబాబులు ఇంటింటికి తిరిగి ఇందుకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేసి జీఎస్టీపై అవగాహన కల్పించారు.

# పోలీసుల స్పెషల్ ట్రాఫిక్ డ్రైవ్

**- 110 మంది వాహనదారులకు కౌన్సెలింగ్, జరిమానాలు విధింపు**



**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో మంగళవారం సాయంత్రం ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్, హెచ్‌ఎంపాడు ఎస్సై కే.మాధవరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి కనిగిరి టౌన్‌లో స్పెషల్ ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో హెల్మెట్ లేకుండా డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ వాడి డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘిస్తున్న 110 మంది వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం చట్ట ప్రకారం వాహనాలకు జరిమానాలు విధించి, రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ చర్య కూడా ట్రాఫిక్ నియమాలను పాటించే వారిని ప్రోత్సహించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



# సాయిబాబా దేవస్థానంలో 107 వ మహాసమాధి మహోత్సవానికి భారీ ఏర్పాట్లు



**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కనిగిరి శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానంలో ఈనెల 2వ తేదీ విజయదశమి సందర్భంగా సాయిబాబా 107వ మహాసమాధి(పుణ్యతిధి) మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. దేవస్థాన అధ్యక్షులు కొప్పురపు సత్యాల ఆధ్వర్యంలో పాలక వర్గం సభ్యులంతా సమన్వయంతో ఏర్పాట్లను చేపడుతున్నారు. విజయదశమి రోజున ఉదయం నుంచే ఉభయ దాతలచే సామూహిక పూజలు నిర్వహించబడతాయి. ఉదయం 11గంటలకు సాయిగానలహరి కార్యక్రమం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణతో పాటు బాబా మహాసమాధి కార్యక్రమం జరుగుతుంది. భక్తులందరూ విచ్చేసి సాయిబాబా వారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నేతల దసరా శుభాకాంక్షలు



**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దసరా పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నేతలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు అచ్చాలరవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా కనిగిరి ప్రజలందరికి అమ్మవారి దీవెనలు లభించి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. దసరా పండుగ కుటుంబాల్లో ఆనందం నింపాలని, సమాజంలో ఐక్యమత్యం, సద్భావన నెలకొనాలని కోరారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన విశ్వోదయ నర్సింగ్ హోమ్

**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
విజయదశమి పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు విశ్వోదయ నర్సింగ్ హోమ్ శుభాకాంక్షలు తెలిపింది. పేద ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ కే.సుగుణావతమ్మ, డాక్టర్ ఎం.శ్రీలక్ష్మి ప్రజా సేవకే అంకితమై ఉన్నారని ప్రజలు అభినందిస్తున్నారు. న్యాయవాది సీహెచ్ శ్రీనివాసులు(వాసు) ఆధ్వర్యంలో విశ్వోదయ నర్సింగ్ హోమ్ పేద ప్రజలకు అందుబాటులో ఉంది. కనిగిరి తాలూకాలో అందరికి సుపరిచితులైన ప్రజా వైద్యులు స్వర్గీయ సీహెచ్ గురుబ్రహ్మం ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలను అక్కున చేర్చుకుని వైద్య సేవలు అందిస్తున్నట్లు కనిగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విజయదశమి ప్రజలందరికి శ్రేయస్సు, సౌభాగ్యం కలగాలని విశ్వోదయ నర్సింగ్ హోమ్ తరుపున కోరుకున్నారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు దేవకి చెంచయ్య జువెలరీస్ విజయదశమి శుభాకాంక్షలు

**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
విజయదశమి పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు దేవకి చెంచయ్య జువెలరీస్ శుభాకాంక్షలు తెలిపింది. కొట్లబజారు, కనిగిరిలో ఉన్న ఈ జువెలరీ షాపు గణనీయమైన విశ్వాసాన్ని సంపాదించుకుని, నాణ్యమైన బంగారం, వెండి ఆభరణాలను వినియోగదారులకు అందిస్తోంది. ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న దేవకి చెంచయ్య జువెలరీస్, పండుగలు- శుభ కార్యాల సందర్భాలలో ప్రత్యేక ఆఫర్లతో కనిగిరి ప్రజలకు అందుబాటులో ఉంది. విజయదశమి సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికి శాంతి, శ్రేయస్సు, సౌభాగ్యం కలగాలని దేవకి చెంచయ్య జువెలరీస్ తరుపున ఆకాంక్షించారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు టీచర్స్ అకాడమీ విజయదశమి శుభాకాంక్షలు

**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
విజయదశమి పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు టీచర్స్ అకాడమీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. విద్యారంగంలో అగ్రగామిగా నిలుస్తున్న ఈ సంస్థ, రాష్ట్రంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థగా పేరు సంపాదించింది. డీఎస్సీ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించిన సంస్థగా కూడా టీచర్స్ అకాడమీ గుర్తింపు పొందింది. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను తీర్చిదిద్దిన టీచర్స్ అకాడమీ, విజయదశమి సందర్భంగా ప్రజలందరికి శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కలగాలని కోరుకుంది.

## కనిగిరి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి

**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు, ప్రముఖ ఆర్కే గ్రాండ్ అధినేత పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి కనిగిరి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి ప్రజలకు శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షిస్తూ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నట్లు ప్రజలందరికి తెలియజేశారు.

## శ్రీకాళహస్తి సన్నిధిలో ఆకుపాటి కుటుంబ సభ్యులు



**పామూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
శ్రీకాళహస్తిలోనివాయులింగం రూపంలో కొలువైన పరమేశ్వరునికి ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మహిషాసురవర్ధిని అలంకారంలో కనకదుర్గమ్మ తల్లి

**- దుర్గాష్టమి వేడుకల్లో కోలాటాలతో అలరించిన భవానుల నృత్యాలు**

**మార్కాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం పదో వార్డులోని విజయ థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికతతో నిండుగా కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు మహిషాసురవర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు పోచంబొట్ల ఉదయ్ కిరణ్ శర్మ, అప్పలాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన వంటి సంప్రదాయ పూజలు భక్తిమయంగా కొనసాగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్న వేళ ఆలయ ప్రాంగణం మొత్తం మంగళవాయిద్యాలతో, జైకారాలతో మార్మోగిపోగా, స్థానిక మహిళలు సంప్రదాయబద్ధంగా బొమ్మలకొలువు, కుంకుమార్చనలు నిర్వహించారు. చిన్నారులు శ్లోకాలు, పాటలు, నృత్యాలతో అమ్మవారిని ఆరాధించగా, భవానుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల పోటీలకు తల్లిదండ్రుల ఉత్సాహం ప్రత్యేకంగా కనిపించింది. ఆలయమండలి ప్రత్యేకఏర్పాట్లు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నీఏర్పాట్లు శ్రద్ధగా నిర్వహించబడ్డాయి. పానీయం, ప్రసాదం, వరుసలలో దర్శనంవంటి సౌకర్యాలు భక్తులకు సజావుగా అందించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయం విద్యుద్దీపాలతో, పూలతో అద్భుతంగా అలంకరించబడింది. ప్రతి రోజు ప్రత్యేక అలంకారాలతో అమ్మవారికి పూజలు కొనసాగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం అధ్యక్షులు చదలవాడ అల్లూరి రెడ్డి, కార్యదర్శి భోదనపు వెంకటరెడ్డి, కోశాధికారి పబ్బిశెట్టి ఆదినారాయణ, గురు భవానులు మేడా రంగ సత్యనారాయణ, దాసరి హరిబాబు తదితర కమిటీ సభ్యులు కోరారు.





# శ్రీదుర్గాదేవి అలంకారంలో వల్లూరమ్మ

**టంగుటూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగింది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు తొమ్మిదవ రోజు శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలియజేశారు.



## వాసవి అమ్మవారికి సారెని సమర్పించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు



**దర్శి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం దుర్గాష్టమి రోజున ఆర్యవైశ్య సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మవారికి సారెని సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లపోతు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ముప్వల శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆర్.లక్ష్మి నరసింహారావు, నీడ చైర్మన్ చెక్క కేశవ, దర్శి ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ మాధవస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాసరావు దంపతులు**

**కంభం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో గల ప్రముఖ శ్రీ లక్ష్మీ మాధవస్వామి దేవస్థానంలో దసరా పండుగ సందర్భంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ నంద్యాల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం దేవస్థానంలో శ్రీ లక్ష్మీ మాధవ స్వామి, శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్లకు 9వ రోజు ప్రధాన అర్చకులు డాక్టర్ నంద్యాల శ్రీనివసచార్యుల గారి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణలతో పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదాతలుగా దేవస్థానం చైర్మన్ డా॥ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి (బిజెపి జిల్లా అధికార ప్రతినిధి) దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. బెల్లంకొండ సాహితీరాయల్, సర్పంచ్ మాదా సుభద్ర, టిడిపి నాయకులు మాదానాగేశ్వరరావు దంపతులు ఉభయదాతలుగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, టిడిపి నాయకులు నారిశెట్టి వెంకటస్వామి, సంగతాల నాగేశ్వరరావు, దొరశెర్ల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జక్క శ్రీనివాసులు, యడవల్లి ఆదినారాయణ, శ్రీరంగనాయక స్వామి దేవస్థానంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు అన్న సత్రం కార్యదర్శి తోట చంద్రయ్య, బెల్లంకొండ వెంకటరంగయ్య, పొదిలి పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మద్దుల చార్మి, మద్దుల డింపుల్, తదితరులు పాల్గొన్నారు.






# ముఖ్యమంత్రి సయహానిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కనిగిరి అమరావతి మైదానంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గానికి చెందిన 62మంది లబ్ధిదారులకు రూ.41,32,368 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ




ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా సహాయం అందించడం ముఖ్య లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు ఈ సహాయన్ని హర్షంగా స్వీకరించారు.

